ANDHRA JYOTI, VIJAYAWADA Regd; No. HVJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం ★★★ Telephones: 74212, 7434

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 15 సంచిక 194 | విజయవాడ, జనవరి 16, 1975 గురువారం | 6 పేజీలు 25 పైసలు

'కాఫీకి, గుండె జబ్బులకు సంబంధంలేదు'

బెంగుళూరు, జనవరి 15— కాఫీ మామూలుగా త్రాగడంవల్ల గుండె జబ్బులు వస్తుగుతాయా? కాఫీకి, గుండె జబ్బులకు సంబంధంలేదని ఇటీవల పరిశోధనలలో వెల్లడైనట్టు కాఫీదోస్తు ఎత్రిక తాజా సంచికలో పేర్కొన్నారు.

రోజుకు 30 కప్పుల వరకు కాఫీ త్రాగేవారికి ఎట్టి దుష్పరిణామాలు కలిగినట్టు ప్రమాణ లేదని, ఆ విధంగా త్రాగేవారిని పరీక్షించగా తెలిసిందట.

చేపాక్ స్టేడియంవద్ద లౌడ్ స్పీకర్

మద్రాసు, జనవరి 15— ప్రకటనలు చేయడానికి, అత్యవసరమైన వార్తలు ఎప్పటికప్పుడు చెప్పడానికి అధికారులు క్రికెట్ టెస్టు మ్యాచ్ జరుగుతున్న చేపాక్ స్టేడియంవద్ద లౌడ్‌స్పీకర్ అమర్చడం ప్రేక్షకులకు ఆశ్చర్యం కలిగించింది.

అవసరం లేనప్పుడు మైక్‌ను ఆపివేయకపోవడంతో తరచు ప్రేక్షకులమాటలు లౌడ్ స్పీకర్ ద్వారా వినవచ్చినవి ఈ మైక్ ద్వారా ఈ టెస్టుపోటీ జరిగిన నాల్గు రోజులలోను నల్గురి మృతిని గురించి వారి బంధువులకు తెలియజేశారు.

గోదావరి బ్యారేజికి ఈ నెలలోనే సహాయం: అంతర్జాతీయ అభివృద్ధిసంస్థ ప్రకటించగలదట

న్యూఢిల్లీ, జనవరి 15— ఆంధ్రప్రదేశ్‌లోని గోదావరి బ్యారేజి పథకానికి అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ 4.5 కోట్ల డాలర్ల సహాయం ఈనెలలోనే ప్రకటించవచ్చునని అంటున్నారు.

1975 లో పారిశ్రామిక దిగుమతుల కోసం ఇండియాకు 20 కోట్ల డాలర్ల ప్రపంచ బ్యాంకు ఋణసహాయానికి సంబంధించి చర్చలు పూర్తయ్యాయి. తొలుత ఎదికోట్ల డాలర్ల మొదటి వాయిదా ఈ నెల తర్వాత ప్రకటించగలరని అనుకుంటున్నారు.

14.5 కోట్ల డాలర్ల లో ఈ రెండు ఋణాలలో 1975 జూన్‌లో అంతమయ్యే ఆర్థిక సంవత్సరానికి ఇండియాకు ప్రపంచం బ్యాంకు సంస్థలు ఋణసహాయం చేయడానికి ఇచ్చిన వాగ్దానం 55.1 కోట్ల డాలర్లు అవుతుంది. దీనిలో 44.2 కోట్ల డాలర్లు అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ అప్పులు పూర్తిగా సహకార ఎరువుల కర్మాగారానికి ప్రపంచబ్యాంకు 10.9 కోట్ల డాలర్లు ఋణం వున్నాయి.

1974-75 ఆర్థిక సంవత్సరంలో మొత్తంమీద ఇండియాకు ప్రపంచబ్యాంకు సంస్థలు 75.3 కోట్ల డాలర్లు సహాయం చేశాయి. దీనిలో 59.5 కోట్లు అంతర్జాతీయ అభివృద్ధిసంస్థ అప్పులు 16.1 కోట్ల డాలర్లు ప్రపంచబ్యాంకు ఋణాలు వున్నాయి.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 60 కోట్ల డాలర్ల మేరకు అభివృద్ధి సంస్థ ఋణం ఇవ్వడానికి అవకాశాలున్నట్టు ప్రపంచ బ్యాంకు సూచించింది.

గతంలో పారిశ్రామిక ఉత్పత్తుల దిగుమతుల కోసం అభివృద్ధిసంస్థ గత మే నెలలో 15 కోట్ల డాలర్లు ఋణం ఇచ్చింది. వారి తామికోత్పత్తుల దిగుమతులకు మరి 20 కోట్ల డాలర్లు ఋణ సహాయం చేయవలసిందిగా గత నెలలో వాషింగ్టన్‌లో జరిగిన చర్చలలో కోరడం జరిగింది.

వ్యవసాయ రంగానికి ప్రపంచ బ్యాంకు ఋణాలు

భారతదేశంలో వ్యవసాయోత్పత్తులు పెంచడానికి, అవసరమైన వ్యవసాయోపకరణాల దిగుమతికి నేత్రపు భూముల అభివృద్ధికి ఎరువుల ఉత్పత్తి అభివృద్ధికి, దుర్భిక్ష ప్రాంతాలకు అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ నిధులను మళ్ళించారు.

1966 నుంచి 1974 వరకు అభివృద్ధి సంస్థ ఇండియాలో వ్యవసాయరంగానికి 92.30 కోట్లడాలరు ఋణసహాయంచేసింది. అయితే 1969 వరకు ఆ సహాయం ఇరిగేషన్ ప్రాజెక్టులకే పరిమితమైంది. 1970 తర్వాత ఋణాన్ని పెంచారు.

అభివృద్ధి సంస్థ ఇచ్చిన 32 కోట్ల డాలర్లను ఏడు రాష్ట్రాలలో రైతులు నూతన వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకునేందుకు కేటాయించారు.

దేశంలో ఎరువుల ఉత్పత్తి అధికం చేయడానికి ప్రపంచ బ్యాంకు సంస్థలు 36.80 కోట్ల డాలర్ల సహాయం చేశాయి. దీనిలో 22.9 కోట్ల డాలర్లు అభివృద్ధి సంస్థ ఋణాల రూపంలో కొచ్చిన్, నాంగల్ పూర్, నంగల్, ట్రాంబే, సింద్రి యూనిట్లకు లభించాయి.

గతవారం ప్రకటించిన 10.9 కోట్లు పూర్ పూర్‌లోని ఎరువుల కర్మాగారానికి వెచ్చిస్తారు. అక్కడ రోజుకు 900 టన్నుల అమ్మోనియా, 1500 టన్నుల యూరియా ఉత్పత్తి అవుతుంది

ఇదిగాక అభివృద్ధి సంస్థ వాలు గు రాష్ట్రాలలోని ఆరు దుర్భిక్ష ప్రాంతాలైన జిల్లాలలో వ్యవసాయోత్పత్తుల అభివృద్ధికి, పశుసంపదాభివృద్ధి పథకాలకు 3.5 డాలర్ల కోట్ల సహాయం చేసింది.

లోకసభకు త్వరలో ఎన్నికలు!

వ్యాఖ్యానించడానికి ప్రధాని నిరాకరణ

మద్రాసు, జనవరి 15— లోకసభ ఎన్నికలు ముందుగా జరుపుతారా? అని అడిగిన ప్రశ్నకు సమాధానమివ్వడానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నిరాకరించారు.

మాల్దీవులో పర్యటన ముగించుకొని న్యూఢిల్లీ వెడుతూ ఇక్కడ ఆగి సంవత్సరంలో విలేకరులు పై విధంగా ప్రశ్నించారు

మాల్దీవులో తన పర్యటన గురించి ప్రస్తావిస్తూ ఆమె ఇలా అన్నారు:

"మాల్దీవులతో మనకు స్నేహసంబంధాలు వున్నాయి నా పర్యటన రెండు దేశాల మధ్య సంబంధాలను సుస్థిరం చేయగలదని ఆశిస్తున్నాను.

ఆ తర్వాత ఆమె భారత వైమానిక దళం విమానంలో ఢిల్లీ వెళ్ళారు

ప్రధాని ఇందిర ఢిల్లీ పునరాగమనం

న్యూఢిల్లీ, జనవరి 15. — మాల్దీవులో మూడు రోజుల పర్యటన ముగించుకుని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న రాత్రి ఇక్కడకు తిరిగివచ్చారు.

నాగపూర్‌లో జరిగిన ప్రపంచ హిందీ మహాసభకు ప్రారంభోత్సవం చేసిన ప్రధాని ఇందిరాగాంధిని, అధ్యక్షత వహించిన మారిషస్ ప్రధాని సర్ శివూసాగర్‌ను ఫొటోలో చూడవచ్చు

మద్రాసుటెస్టులో 100 పరుగులతేడాతో వెస్ట్ ఇండీస్‌పై ఇండియా విజయం

మద్రాసు, జనవరి 15— ఇండియా వెస్టు ఇండీస్ జట్టుల మధ్య జరిగిన నాల్గవ క్రికెట్ టెస్టుపోటీలో వెస్టు ఇండీస్ జట్టును ఇండియా నూరు పరుగుల తేడాతో ఓడించి ఈ టెస్టు సిరీస్‌లో వరుసగా రెండవ విజయం సాధించింది.

ఆట నాల్గవరోజున లంచ్ విరామ సమయం తర్వాత 45 నిమిషాలకే వెస్టుఇండీస్ జట్టు 154 పరుగులకు ఔటయింది.

మొదటి రెండు టెస్టు పోటీలలో బెంగుళూరు, ఢిల్లీ— ఓడిపోయిన భారతజట్టు కలకత్తా, మద్రాసు టెస్టు పోటీలలో విజయం సాధించి వెస్టు ఇండీస్‌తో సమానమైనది. అయిదవది. ఆఖరిది అయిన టెస్టుపోటీ ఈ నెల 23 వ తేదీ నుంచి బొంబాయిలో జరుగుతుంది.

భారత స్పిన్నర్స్ ప్రతిభ

భారత స్పిన్నర్త్రయం — బేడీ ప్రసన్న, భగవత్ చంద్రశేఖర్ — మరోసారి వెస్టు ఇండీస్ బ్యాట్స్‌మెన్‌ను గిలిగారు.

1973 లో అపఖ్యాతిపాలైన భారత జట్టు తిరిగి క్రికెట్ ప్రపంచంలో తమ ఉచిత స్థానం సంపాదించుకొనగలదన్న విశ్వాసం నెలకొన్నది.

1971 సిరీస్‌ను గెలుచుకొనడంద్వారా వెస్టు ఇండీస్‌పై ఇండియా అపూర్వ రబ్బర్ సాధించింది.

రెండవ ఇన్నింగ్స్‌లో ప్రసన్న అత్యద్భుతంగా బౌల్ చేసి నాల్గు వికెట్లు నష్టపరిచారు

బిషన్‌సింగ్ బేడీ మూడు వికెట్లు, చంద్రశేఖర్ రెండు వికెట్లు నష్టపరిచారు. రెండవ ఇన్నింగ్స్‌లో భారత స్పిన్నర్స్ బౌలింగ్‌ను ఖాతరుచేయకుండా బ్యాట్ చేసి 1 పరుగులు చేసిన వెస్టుఇండీస్ బ్యాట్స్‌మన్ కాలీచరణ్ 51 పరుగులకు రనౌటైనారు. భారతం ఇండియా విజయానికి దోహదకారి అయింది.

నిన్న ఆట ముగిసేసరికి వికెట్ నష్టానికి 38 పరుగులుచేసిన వెస్టు ఇండీస్ జట్టు నేడు మరి 116 పరుగులు మాత్రమే చేయగలిగింది.

ఇవాళ లంచ్ విరామ సమయానికి ముందే వెస్టుఇండీస్ జట్టు మరి అయిదు వికెట్లు కోల్పోయింది. లంచ్ విరామ సమయానికి వెస్టు ఇండీస్ అరు వికెట్ల నష్టానికి 127 పరుగులు చేసింది.

(గ్రీనిడ్జి, గిబ్స్, చంద్రశేఖర్ బౌలింగులో బోల్ కాగా రిచర్డ్స్. లాంబర్ట్ ప్రసన్న బౌలింగ్‌లో ఔటయ్యారు. మరో బేడీ బౌలింగ్‌లో ఔటయ్యాడు.

రెండవ ఇన్నింగ్స్‌లో సోల్కర్ బౌలింగ్

(మిగతా 3 వ పేజీలో)

ఫిబ్రవరి 23 న తిరిగి మెడికల్ ఎన్‌ట్రెన్స్ పరీక్ష

దరఖాస్తుల స్వీకరణకు తుదిగడువు జనవరి 25

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 15— రాష్ట్రంలో వైద్య కళాశాలలలో ప్రవేశానికై కొత్త ఎంట్రెన్స్ పరీక్షలను ఫిబ్రవరి 23వ తేదీన నిర్వహిస్తారు. దరఖాస్తులు అందుకొనడానికి జనవరి 25 వరకు గడువు తేదీగా నిర్ణయించారు

అధికార ప్రతినిధి ఒకరు నేడు ఈ వివరాలను ప్రకటిస్తూ, గతం వారి పరీక్ష ఫీజు కట్టిన అభ్యర్థులు తిరిగి ఫీజు చెల్లించవలసిన అవసరం లేదని. అయితే వారు ఎంపిక హాల్ టికెట్లను రెన్యూవల్ చేయించుకొనడం కోసం దరఖాస్తు చేయవలసి వుంటుందని విలేకరులతో చెప్పారు.

1974 డిసెంబర్ 31 నాటికి 16 సంవత్సరాల వయసు పూర్తియినవారందరూ ఈ పరీక్షకు దరఖాస్తు చేయవచ్చు.

మార్చి 10 వ తేదీన ఎన్‌ట్రెన్స్ పరీక్ష ఫలితాలను ప్రకటిస్తారని; మార్చి 17 నుంచి కౌన్సెలింగ్ ప్రారంభించడానికి సంకల్పించడం జరుగుతుందని అధికార ప్రతినిధి తెలియజేశారు.

1974 డిసెంబరు ఒకటవ తేదీన నిర్వహించిన ఎన్‌ట్రెన్స్ పరీక్షకు సుమారు 9000 మంది అభ్యర్థులు హాజరయ్యారు. దరఖాస్తులు తిరస్కరించబడిన కొందరు అభ్యర్థులు దాఖలుచేసిన రిట్ పిటిషన్‌ను హైకోర్టు అనుమతించింది. 16 ఎంట్రెన్సు రాసినవారిని పరీక్షకు హాజరుకావడానికి అనుమతించవలసిన్న కారణంపై హైకోర్టు ఆ రిట్ పిటిషనును అనుమతించింది.

రాష్ట్రంలోని యూనివర్సిటీలు రూపొందించిన నిబంధనలకింద మెడికల్ ఎన్‌ట్రెన్స్ పరీక్షకు హాజరవడానికి వయఃపరిమితిని 16 సంవత్సరాలుగా నిర్ణయించారు. అయితే కేంద్ర వైద్యమండలి సిఫారసు ప్రకారం దానిని 17 సంవత్సరాలకు ప్రభుత్వం పెంచింది.

ప్రభుత్వ ఉత్తర్వుపై కొందరు దరఖాస్తుదారులు హైకోర్టులో సవాలుచేయగా, కోర్టు వారి పిటిషన్లను అనుమతించింది.

ఒక సంవత్సరం నష్టాన్ని నివారించడానికి వీలుగా 1974-75 బ్యాచ్‌కి చేసిన సెలవును రద్దుచేసి, మొదటి లేదుమాసాల కోర్సును తగ్గించేందుకు యూనివర్సిటీల సిండికేట్ కోరడానికి ప్రతిపాదించడం జరిగిందని అధికార ప్రతినిధి తెలియజేశారు.

ఎంట్రెన్స్ పరీక్షకు హాజరుకావడానికి కనీస అర్హత పి.యు.సి. లేదా తత్సమానమైన చదువు అయితే ఉస్మానియా యూనివర్సిటీ పి. యు. సి.ని ఇంటర్మీడియట్‌కు సమానమైనదిగా గుర్తించగా, ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలు ఇంకా ఈ విషయంలో ఒక నిర్ణయానికి రావడం జరగలేదు. కనీసం ప్రభుత్వం వద్ద కూడా ఈ విషయంలో సమాచారం లేదు అని ఆ ప్రతినిధిద్వారా తెలుస్తున్నది.

టాంజానియా ప్రధాని శ్రీ కవావా ఢిల్లీకి

ప్రధాని, ఉపరాష్ట్రపతి ప్రభృతుల స్వాగతం

న్యూఢిల్లీ, జనవరి 15— ఇండియాలో తొమ్మిదిరోజులపాటు సుహృద్భావ పర్యటనకు టాంజానియా ప్రధాని రెడీ ఫాడ్ కవావా నేటి మధ్యాహ్నం ఇక్కడకు వచ్చారు.

ఆయనకు విమానాశ్రయంలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, విదేశాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్, ఉపరాష్ట్రపతి శ్రీ బి. డి. జెట్టి, ఢిల్లీ మేయర్ శ్రీ కె. ఎన్. సహానీ ప్రభృతులు స్వాగతం చెప్పారు.

కవావా ఢిల్లీ విమానాశ్రయంలో మాట్లాడుతూ ఇలా అన్నారు:

"నా ఇండియా పర్యటనలో ఇండియా అమితవాల నుంచి చాలా తెలుసుకొనగలనని ఆశిస్తున్నాను"

ప్రధాని కవావాతో పాటు ఆయన భార్య కూడా వచ్చారు.

తనకు స్వాగతం చెప్పడానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి విమానాశ్రయానికి వచ్చినందుకు ఆయన కృతజ్ఞత తెలియజేశారు.

రెండు దేశాలమధ్య ఈవరకే గల స్నేహసంబంధాలను మరింత సుస్థిరం చేసుకొనడానికి తాను ఇక్కడకు వచ్చినట్టు శ్రీ కవావా పేర్కొన్నారు. ఇండియా అభివృద్ధికి ఇండియా చేసిన కృషి గురించి కూడా తాను తెలుసుకొనగలనని ఆయన అన్నారు.

స్వాతంత్ర్యం కోసం తాము పోరాడుతున్న కాలంలో కూడా ఇండియానుంచి తాము ఉత్తేజం పొందామని ఆయన అన్నారు.

ఇండియా, టాంజానియాల మధ్య మంచి సహకారం కలదని, ఇది మరింత పెంపొందగలదని తాము ఆశిస్తున్నామని ఆయన ఉద్ఘాటించారు. వర్ధమాన దేశాలమధ్య సహకారం రెండికి ప్రయోజనకరమని తాము భావిస్తున్నట్టు శ్రీ కవావా పేర్కొన్నారు.

ఉపరాష్ట్రపతి శ్రీ జెట్టి, తదితరులతో నేడు లాంఛనంగా చర్చలు జరిపిన తర్వాత శ్రీ కవావా రేపు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితో చర్చలు జరుపుతారు.

ఆఫ్రికన్ దేశాల విద్యార్థుల స్వాగతం

టాంజానియా, ఇతర ఆఫ్రికన్ దేశాలకు సంబంధించి దాదాపు నూరుమంది సాంకేతిక నిపుణులు, విద్యార్థులు శ్రీ కవావాకు స్వాగతం చెప్పారు.

సాయుధ దళాలనుంచి ప్రధాని కవావా గౌరవ వందనం స్వీకరించి 'షామియానా'కు వస్తుండగా ఆ విద్యార్థులు టాంజానియా పతాకాలు చేబూని ఆయనకు స్వాగతమిస్తూ గీతాలు పాడారు.

లోకం తీరు

"ఎంతసేపూ ఆ రస్సు గొడవేగాని, ఈ పండుగ రోజుల్లో అవీ ఇవీ లేక ఇంట్లో నేను ఎన్ని రస్సు తీస్తున్నానో మీకు తెలుసా?"

"హిందూ మహాసముద్రంలో అగ్ర రాజ్యాల జోక్యం తగదు"

ఇండియా, మాల్దీవుల ఉద్ఘాటన

ఢిల్లీ అణువిధానానికి ప్రధాని జాకీ సమర్థన

మాలె, జనవరి 15— హిందూ మహాసముద్రంలో ఇటీవల పరిణామాలపట్ల ఇండియా, మాల్దీవి దేశాలు ఆందోళన వ్యక్తంచేస్తూ, హిందూ మహాసముద్రాన్ని శాంతి మండలంగా వుంచాలన్న లక్ష్యసాధనకు భంగం కలిగించేచర్యలకు దిగవలదని అగ్రరాష్ట్రాలకు విజ్ఞప్తిచేశాయి.

మాల్దీవులో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి పర్యటన ముగిసిన అనంతరం వెలువడిన సంయుక్త ప్రకటనలో హిందూ మహాసముద్రం ఉద్రిక్తతకు అతీతంగా ఉండాలన్న ఆకాంక్షను రెండు దేశాలు వ్యక్తం చేశాయి.

ప్రాంతీయ సహకారం

హిందూ మహాసముద్ర ప్రాంతం దేశాలమధ్య సమగ్రమైన పద్ధతిలో ప్రాంతీయ సహకారం వుండాలని శ్రీమతి ఇందిరా గాంధి, మాల్దీవి ప్రధాని అహ్మద్ జాకీలు విజ్ఞప్తిచేశారు ఇది ఈ ప్రాంతం దేశాల ప్రయోజనాలకు మాత్రమేగాక, మొత్తం ప్రపంచం సుస్థిరతకు అవసరమని ఆ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు

అమెరికన్ నౌకదళం

హిందూ మహాసముద్రంలో పెద్దఎత్తున అమెరికన్ అణ్యస్త్ర నౌకాదళం ప్రవేశించడం ప్రపంచ శాంతికి ఆందోళన పరిణామమని వ్యాఖ్యానించారు.

గర్నియా దీవికి నౌకాస్థావరం మార్చాలన్న అమెరికా ప్రతిపాదనను కూడా ఈ ప్రధానులు గర్హించారు.

ఇండియా అణు విధానానికి మాల్దీవి ప్రధాని సమర్థన

అణుశక్తి శాంతియుత ప్రయోజనాలకు వినియోగించాలన్న ఇండియా విధానానికి మాల్దీవి తన పూర్తి మద్దతును తెలియజేసింది.

అణుపాస్త్రీకరణ విస్తరణం ఈ ప్రాంతం దేశాల ఆర్థికాభివృద్ధికి తోడ్పడగలదన్న అభిప్రాయాన్ని మాల్దీవి ప్రధాని జాకీ వ్యక్తం చేశారు.

శ్రీమతి ఇందిరాగాంధి గౌరవార్థం ఏర్పాటుచేసిన విందులో మాల్దీవి ప్రధాని ప్రసంగిస్తూ భారత ప్రధాని పర్యటన రెండు దేశాల మధ్య స్నేహ సత్సంబంధాలలో ఒక మైలురాయి వంటిదని వర్ణించారు.

రెండు దేశాలమధ్య ఆర్థిక, సాంకేతిక సహకారంపట్ల ప్రధాని నిరుపయోగపడు సంతృప్తి వ్యక్తపరిచారు.

ప్రధాని ఇందిర కృతజ్ఞత

మాల్దీవి పర్యటన సందర్భంలో తనపట్ల ప్రదర్శించిన ఆదరాభిమానాలకు ప్రధాని జాకీకి భారత ప్రధాని ఇందిరా గాంధి తన కృతజ్ఞత తెలియజేసినట్లు ఆ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

మాల్దీవి ప్రధానిలో జరిపిన చర్చలలో ప్రధాని ఇందిరా గాంధితోపాటు భారత విదేశాంగ మంత్రి శ్రీ కేవర్‌సింగ్, భారత రాయబారి శ్రీ పి. హెచ్. కోల్యాలు పాల్గొన్నారు.

బొంబాయిలో మాల్దీవి కాన్సుల్ జనరల్

రెండు దేశాలమధ్య ఆర్థిక సహకారం విస్తృతమౌతున్న కారణంగా బొంబాయిలో కాన్సుల్ జనరల్‌ను నియమించాలని నిర్ణయించినట్టు మాల్దీవి ప్రధాని అహ్మద్ జాకీ నిన్న ఇక్కడ వెల్లడించారు.

న్యూయార్క్‌లో ఇండియా హౌస్‌పై దాడి

—యూదు టెరరిస్టుల దుశ్చర్య

న్యూయార్క్, జనవరి 15— న్యూయార్క్‌లోని ఇండియా హౌస్‌పై మొన్న యూదు ఉగ్రవాదుల బాంబు దాడి విఫలమైంది. ఐక్యరాజ్యసమితిలోని భారత ప్రతినిధివర్గం ఇండియా హౌస్‌లో పుంటున్నది. వాలస్టీనా విమోచన ఫ్రంట్‌కు మద్దతు నిస్తున్నన్న ఇండియా వైఖరికి నిరసనగా యూదు ఉగ్రవాదులు [illegible] తీసుకున్నారు.

మొన్న సాయంత్రం ముగ్గురు యూదు యువకులు ఇండియా హౌస్‌కు వచ్చారని. వారిలో బోరు చేతిలో గ్రెనేడ్ వుందని ప్రత్యక్ష సాక్షి ఒకరు చెప్పారు. ద్వారాలవద్దవున్న వాచ్‌మెన్‌లో వారు ఘర్షణకు తలపడ్డారు.

ఈ సందర్భంగా ముగ్గురిలో ఒకరు తన చేతిలో వున్న బాంబును భవనంలోకి విసిరారు. అయితే అది పేలలేదు.

మిగిలిన ఇద్దరూ భవనంలోని పరికరాలను ధ్వంసం చేశారు పేలిన్‌పై వున్న [illegible] సెంట్రల్ పార్క్ వైపు పారిపోయారు.

పోలీసులు రావడానికి ముందే వారు పారిపోయారు

ఈ ఘటన గురించి ఐక్యరాజ్యసమితి అధికారులకు తెలియజేయగానే భారత దేశం శాశ్వత ప్రతినిధి శ్రీ రిషి జైపాల్ చెప్పారు.

తమిళనాడులో దుర్భిక్ష పరిస్థితి

ముఖ్యమంత్రికి ప్రధాని హామీ

మద్రాసు, జనవరి 15— తమిళనాడులో దుర్భిక్ష పరిస్థితి గురించి పరిశీలించడానికి కేంద్రంనుంచి త్వరలో నిపుణుల బృందాన్ని పంపడానికి ఏర్పాట్లు చేయగలమని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నిన్న తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధికి హామీ ఇచ్చారు.

త్రివేంద్రం నుంచి ఇక్కడకు వచ్చిన శ్రీమతి ఇందిరా గాంధికి స్వాగతం చెప్పడానికి శ్రీ కరుణానిధి విమానాశ్రయానికి వెళ్ళినప్పుడు. సాధ్యమైనంత త్వరలో కేంద్రం నిపుణుల బృందాన్ని పంపవలసిందిగా ఆమెను కోరారు.

తాను న్యూఢిల్లీ వెళ్ళగానే ఈ విషయమై తగు ఏర్పాట్లు చేయగలనని శ్రీమతి గాంధి హామీ ఇచ్చారు.

'కాలనీలు, హాస్టల్స్ పేరుతో హరిజనులకు మరింత వెలి'

కేంద్ర మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్‌కు వంద మంది ప్రతినిధుల వివరణ

హైదరాబాద్, జనవరి 15— హరిజనులకు ప్రత్యేకంగా కాలనీలను నిర్మించడం, వారికి పేరుగా హాస్టల్స్‌ను ఏర్పాటుచేయడం ఒక విధంగా వారిని అస్పృశ్యులుగా కొనసాగించడమే నని ఆంధ్రప్రదేశ్‌లోని హరిజన విద్యార్థులు గుర్తించారు.

సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల కేంద్ర కార్యావరణ సంఘానికి చెందిన వందమంది హరిజన విద్యార్థి ప్రతినిధులు కడచిన శనివారంనాడు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్‌ను కలుసుకొని వినతిపత్రం సమర్పిస్తూ ఆవేదన వెలిబుచ్చారు

సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్స్‌ను రద్దుచేస్తూ ప్రభుత్వం గ్రామాలలో సాంఘిక హాస్టల్స్ నడుపుకోవలసిందిగా షెడ్యూల్డ్ కులాల విద్యార్థులను ఆదేశిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసినందున వారు ఆందోళన వెలిబుచ్చారు.

ఈ దురదృష్టకరమైన వైఖరి హరిజన విద్యార్థులను ఇతర వర్గాలనుంచి వేరుచేసి, వేరుగా జీవించడానికి ప్రోత్సహిస్తున్నదని వారు ఆ వినతిపత్రంలో ఆరోపించారు.

ఇదివరకటి సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్స్ అన్ని కులాలు, మతాల విద్యార్థులకు ఆశ్రయం కల్పిస్తూ వుండేవని, వాటిని వెంటనే తిరిగి తెరవాలని కూడా కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు.

రేవు కార్మికుల సమ్మెకు సన్నాహాలు

న్యూఢిల్లీ, జనవరి 15— చర్చల నిమిత్తం రేవు కార్మికుల సమాఖ్య ప్రతినిధివర్గం నేడిక్కడకు చేరినప్పటికీ, చర్చలు విఫలమయితే ఎక్కడలో ముందుగా సమ్మె చేయడానికి సమాఖ్య సన్నాహాలు జరుగుతూనే వున్నాయి.

"ప్రభుత్వంలో గౌరవప్రదమైన పరిష్కారానికి దోహదంగా గిరిగినదంతా చేస్తాం అని సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్. ఆర్. కులకర్ణి నేటి ఉదయం కేంద్ర నౌకా శాఖ మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠితో చర్చలకు వెళ్ళేముందు అన్నారు.

అమెరికాలో పన్నుల రద్దు

ప్రెసిడెంట్ ఫోర్డ్ వెల్లడి

వాషింగ్టన్, జనవరి 15— అమెరికాలో ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కొనడానికి గైకొనే చర్యలలో భాగంగా 1600 కోట్ల డాలర్ల మేరకు పన్నులను రద్దు చేయాలని తాను సంకల్పించినట్టు ప్రెసిడెంట్ ఫోర్డ్ మొన్న రాత్రి రేడియోలో ప్రసంగిస్తూ చెప్పారు.

దీనివల్ల అమెరికా పౌరులకి సగటున పెయ్యి డాలర్ల మేరకు పన్ను తగ్గగలదని ఆయన అన్నారు.

ఆయన దేశ ప్రజలనుద్దేశించి రేడియోలో ప్రసంగిస్తూ ఆర్థిక మాంద్యాన్ని, ఇంధనం సంక్షోభాన్ని ఎదుర్కొనడానికి 4300 కోట్ల డాలర్ల వ్యయం కాగల ఏడు కార్యాన్ని వివరించారు. ఈ చర్యలలో ఇంధనంపై పన్నుల పెంపుదల కూడా వుంది. దీనివల్ల గ్యాసోలిన్ ధరలు గ్యాలన్‌కు ఏడు సెంట్లు పెరగవచ్చు.

వ్యక్తులపై పన్నులు 12 శాతం తగ్గించడంవల్ల కొట్ల డాలర్ల ఆదాయం తగ్గుతుంది అమెరికాలో పరిస్థితిని చక్కదిద్దడానికి ఈ చర్యలు అవసరమని ఆయన చెప్పారు.

నానాటికి తీవ్రరూపం దాల్చుతున్న ఆర్థిక మాంద్యాన్ని తొలగించడానికి ఈ చర్యలు అవసరమని ప్రెస్ పేర్కొన్నారు.

దని వారు ఆ వినతిపత్రంలో ఆరోపించారు.

ఢిల్లీలో విద్యార్థులపై బాష్పవాయు ప్రయోగం

కార్మిక సంఘాలు నిర్వహించిన బంద్ విఫలం

న్యూఢిల్లీ, జనవరి 15— నలుగు వామపక్ష కార్మిక సంఘాలు ఇచ్చిన ఢిల్లీ "బంద్" పిలుపు సందర్భంగా నేడు జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంపట్ల విద్యార్థులపై పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. ఈ సంఘటన మినహా పౌర జీవితాన్ని స్థంభింపచేయాలన్న బంద్ లక్ష్యం పూర్తిగా విఫలమైంది. విద్యార్థులు రాళ్ళు విసిరిన ఘటనలో ఇద్దరు పోలీసులకు గాయాలు తగిలాయి.

ప్రభుత్వ బస్సులు మామూలుగానే తిరిగాయి. షాపులు, ఆఫీసులు, వాణిజ్య సంస్థలు, విద్యాసంస్థలు తెరిచారు.

సి. ఐ. టి. యు. బలంగా వున్న ప్రాంతాలలో కొన్ని రెస్టారెంట్లు మూసివేశారు. ఎల్. ఐ. సి. కార్యాలయంలో హాజరు సంఖ్య పదుగురా వుంది. కొద్ది పందలమంది బ్యాంకు కార్మికులు పనులు బహిష్కరించారు.

వేతన స్థంభన, ప్రభుత్వోద్యోగం, ఉద్యోగ సమస్యలకు నిరసనగా మార్క్సిస్టు పార్టీ, సోషలిస్టు, రివల్యూషనరీ సోషలిస్టు, యూనిటీ సెంటరు పార్టీలు బంద్ పిలుపు ఇచ్చాయి.

నగరంలో రెండు వేల 28 మందిని పోలీసులు అరెస్టు చేశారని బంద్ నిర్వాహకులు చెప్పారు.

నెహ్రూ యూనివర్సిటీ వద్ద వందమంది విద్యార్థులు పోలీసులతో ఘర్షణ పడడంతో బాష్పవాయువు ప్రయోగించవలసి వచ్చింది.

ఇప్పటి వరకు అరెస్టులు జరుగలేదు. విద్యార్థులు ఢిల్లీ రవాణా సంస్థ బస్సులు మూడింటిని బలవంతంగా విశ్వవిద్యాలయంలోకి తీసుకుపోయినట్టు పోలీసులు తెలిపారు.



నిర్యాణము

మా తండ్రిగారైన

శ్రీ యెర్నేని వెంకటేశ్వర రావుగారు ది. 11-1-1975

తేదీన దివంగతులైనారని తెలియజేయుటకు చింతించుచున్నాము.

పెద్దకర్మ 20-1-75 సోమవారం నాడు ముదినేపల్లి గ్రామములో మా స్వగృహమందు జరుపబడును.

— ఇట్లు —

కుమారులు : 1. యెర్నేని ఉమాప్రసాద్
2. ,, లక్ష్మణప్రసాద్
3. ,, సురుప్రసాద్
4. ,, రామచంద్రప్రసాద్
5. ,, చలమయ్య

కుమార్తె : దుక్కిపాటి పద్మజ

1975 జనవరి 16 గురువారం	1975 జనవరి 17 శుక్రవారం
శ్రీ ఆనంద నామ సంవత్సర పుష్య శుద్ధ॥ చవితి: రా॥ 10-02 శతభిషం: రా॥ 9-31 వర్జ్యం: లె॥ 4-35 నుంచి 6-21 వరకు	శ్రీ ఆనంద నామ సంవత్సర పుష్య శుద్ధ॥ పంచమి: రా॥ 21-03 పూర్వాభాద్ర: రా॥ 12-03 వర్జ్యం: లేదు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

క్రూడాయిల్ ఉత్పత్తి

ఇండియా ఇప్పటిలో క్రూడాయిల్ ఉత్పత్తి విషయంలో స్వయం సమృద్ధిని సాధించగల అవకాశం లేదు. కాని, అన్యదేశాలపై ఆధారపడవలసిన అవసరం అనతికాలంలోనే చాలవరకు తగ్గిపోగల అవకాశాలు మాత్రం కనిపిస్తున్నాయి.

మొన్న ఆయిల్—నాచురల్ గ్యాస్ కమిషన్ అధ్యక్షుడు శ్రీ సూతక్కి భానుప్రసాద్ తెలిపిన వివరాలు ఈ ఆశాభావాన్ని కలిగిస్తున్నాయి. ప్రస్తుతం డ్రిల్లింగ్ జరుగుతున్న బోంబే హైప్రాంతంనుంచి ఏడాదికి కోటి టన్నుల క్రూడాయిల్‌ను ఉత్పత్తి చేయవచ్చునని ఆయన పెల్లడించారు. అయితే, ఇందుకు మరొక నాలుగేళ్ళు పడుతుందని ఆయన చెబుతున్నారు.

ఇది నిజంగా ఎంతైనా సంతోషం కలిగించగల వార్త. ప్రపంచాన్ని సంక్షోభంలో ముంచెత్తుతున్న పెట్రోల్ ధరల సమస్యను గురించి ఇప్పుడు కొత్తగా చెప్పవలసిన పని లేదు ఒక ఏడాది తిరగకుండా క్రూడాయిల్ ధరలు నాలుగు రెట్లు పెరిగాయి. కోరిన మేరకు అది లభ్యంకావడం కూడా పెట్రోలియం ఎగుమతిచేసే దేశాల—ముఖ్యంగా అరబ్ దేశాల దయాదాక్షిణ్యాలపై—ఆధారపడిన విషయమైంది.

అందువల్ల, క్రూడాయిల్‌ను ఉత్పత్తి చేయడానికి, ఉత్పత్తిని పెంచడానికి ఏమాత్రం అవకాశం వున్న దేశమైనా, ఇప్పుడు అత్యవసర ప్రాతిపదికపై ఇందుకు పూనుకుంటున్నది. ఉదాహరణకు, నార్త్‌సీ ప్రాంతంలో బ్రిటన్ సముద్ర గర్భంనుంచి క్రూడాయిల్‌ను వెలికితీసే కార్యక్రమాన్ని చాలా మరుకుగా జరుపుతున్నది. వచ్చే నెలలోనే అక్కడ ఉత్పత్తి ప్రారంభం కాగలదని, 1978-79 నాటికి బ్రిటన్ క్రూడాయిల్ విషయంలో స్వయం సమృద్ధిని, 1980 నాటికి ఎగుమతి చేయగల స్థోమతను సాధించగలదని ఇటీవల మనదేశం వచ్చిన బ్రిటిష్ మంత్రి లార్డ్ బలోగ్ చెప్పారు.

ఇండియాలో క్రూడాయిల్ ఉత్పత్తిని గణనీయంగా పెంచడానికి జరగవలసినంత కృషి ఇంతకుముందు జరగలేదు. మన తీరాలకు సమీపంలో సముద్రగర్భంలో అపారమైన పెట్రోలియం నిక్షేపాలున్న సంగతి మనకు ఇదివరకే తెలుసు. అయినా, వాటిని వెలికితీసే కార్యక్రమాన్ని ప్రారంభించడంలో చాలా జాప్యం జరిగింది. కనీసం ఒక దశాబ్దం క్రిందట ఈ కార్యక్రమం ప్రారంభమైవుంటే ఈనాటి త్రొక్కిసలాట తప్పివుండేది.

ఇప్పటికైనా, ఈ కార్యక్రమ ప్రాధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించడం, అన్వేషణ కృషిని ప్రారంభించడం ముదావహం. బోంబే హై ప్రాంతంలో మూడవ బావి డ్రిల్లింగ్‌తో తెలియవచ్చిన అక్కడి పెట్రోలియం నిధుల వివరాలు చాలా ఆశావహంగా వున్నాయి. ఏడాదికి కోటిటన్నుల ఉత్పత్తికి కనీసం వంద బావులను త్రవ్వవలసి వుంటుందట. నాలుగైదు వందల కోట్ల రూపాయల పెట్టుబడి అవసరం కాగలదట. కాని, నానాటికి పెరుగుతున్న మన క్రూడాయిల్ అవసరాల దృష్ట్యా, అందుకు మనం సమకూర్చుకోవలసి వున్న అపారమైన విదేశీ మారకపు ద్రవ్యం దృష్ట్యా ఈ వ్యయ ప్రయాసలు లెక్కచేయదగినవి కావు.

బోంబే హైలోనే కాక, కచ్ తీరంలోను, ఇటు బంగాళాఖాతంలోను కూడా సముద్రగర్భపు పెట్రోలియం నిధుల అన్వేషణను ఆయిల్—నాచురల్ గ్యాస్ కమిషన్ చేపట్టనున్నది. ఈ సందర్భంలో కావేరినది బేసిన్, మహానది బేసిన్ ప్రాంతాల ప్రసక్తి వినవస్తున్నదిగాని, ఆంధ్రప్రదేశ్ కోస్తా విషయం అంతగా వినరావడంలేదు. ఆంధ్రప్రదేశ్ కోస్తా సమీప సముద్రంలోకూడా పెట్రోలియం నిధులు లభ్యం కాగలవని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. వీటిని గురించి కూడా ఓ.ఎన్.జి.సి. శ్రద్ధ వహించగలదని ఆశించాలి.

ఇప్పుడు దేశంలో ఏటా 72లక్షల టన్నుల క్రూడాయిల్ ఉత్పత్తి అవుతుండగా, కోటిన్నర టన్నులకుపైగా దిగుమతి చేసుకోవలసివస్తున్నది. అయిదవ ప్రణాళిక కాలంలో క్రూడాయిల్, ఎరువుల దిగుమతి కోసం 9,500 కోట్ల రూపాయల విలువ మేరకు విదేశీ ద్రవ్యాన్ని మనం ఖర్చుచేయవలసి వస్తుందని అంచనా. ఇది పోను ఇతరమైన అత్యవసర వస్తువుల దిగుమతికి మిగిలే విదేశీ ద్రవ్యం చాలా తక్కువ. ఈ కారణాన మన దేశంలోనే క్రూడాయిల్ ఉత్పత్తిని గణనీయంగా పెంచడానికి తీవ్రకృషి జరగాలి. అలస్యంగానైనా ఇట్టి కృషి అవసరాన్ని భారత ప్రభుత్వం గుర్తించడం హర్షించదగిన విషయం.

సిక్కిం సమస్యపై సమితికి విజ్ఞాపన

న్యూయార్క్ వార్తపట్ల ఢిల్లీ వర్గాల నిరాసక్తి

న్యూఢిల్లీ, జనవరి 15— ఇండియా—సిక్కిం సంబంధాలలో సంభవించిన పరిణామాల గురించి తన ప్రధాన కార్యదర్శిచేత దర్యాప్తు జరిపించాలని కోరుతూ చోగ్యాల్ అనుచరులమని చెప్పుకొనే కొందరు అజ్ఞాత వ్యక్తుల తరఫున ఐక్యరాజ్యసమితికి విజ్ఞప్తి చేసినట్టు న్యూయార్క్‌నుంచి అందిన వార్త ఇక్కడ అధికారవర్గాలలో ఏ మాత్రం ఆసక్తి కలిగించలేకపోయింది.

మానవ స్వత్వాల ఇంటర్నేషనల్ లీగ్ పేరుతో ఒక ప్రయివేట్ సంఘం అధ్యక్షుడు సమితికి విజ్ఞాపన పత్రం సమర్పించినట్టు ఈ వార్త సూచిస్తున్నది.

ఇట్టి ప్రయివేట్ విజ్ఞప్తులపై సమితి కిందినాళి ప్రకారం దాని ప్రధాన కార్యదర్శి దర్యాప్తు జరపడానికి అవకాశం లేదని కూడా ఈ వార్త సూచిస్తున్నది.

రోటరీ క్లబ్బుల సేవా కార్యక్రమం

ఏకోరూపంలో ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడుతున్న ప్రయివేటు సేవా సంస్థలు రోటరీ క్లబ్బులు. పంటివాటి సేవా కార్యక్రమాలు ఒక పద్ధతిలో క్రమశిక్షణతో జరుగుతాయి. "ముందు సేవ, తరువాత స్వార్థం" అనేది రోటరీవారి సూక్తి.

జనవరినెల 4, 5 తేదీలలో ముందెన్నడు జరగని "రోటరీ 315 జిల్లా" సమావేశాలు విశాఖపట్టణంలో వైభవోపేతంగా జరిగాయి. ఈ 315 రోటరీ జిల్లా ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రా రాష్ట్రాలలోని కొన్ని భాగాలను పరిమితమైంది. ఈ మూడు రాష్ట్రాల భాగాలలోను రెండు వేల మంది సభ్యులున్నారు. 475 రోటరీ క్లబ్బులు రోటరీ 315 జిల్లాలో వున్నాయి ఈ ప్రాంతాలనుంచి మరికొన్ని ఇతర రోటరీ జిల్లాలనుంచి సుమారు వెయ్యిమంది ప్రతినిధులు ఈ సమావేశాలకు హాజరయ్యారు.

సమావేశాన్ని ప్రారంభిస్తూ మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ కె.ఎల్. రావు అర్థికంగా వెనుకబడిన భారతదేశంలో రోటరీ వంటి సేవాసంస్థలు సమాజం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే అయిదు సంవత్సరాలలోను ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న ముఖ్య సమస్య—జనాభా పెరుగుదల విషయంలో రోటరీక్లబ్బులు వారు ముందడుగువేసి ప్రజలకు కుటుంబ నియంత్రణ పాటించడం గురించి ప్రచారం చేసి సహకరించాలన్నారు. ఇదే విధంగా తమ పరిసర ప్రాంతాలను ప్రజలు పరిశుభ్రంగా వుంచుకొనడంలోను, వైద్య సదుపాయాలు లభించని, లభించిన బీద ప్రజలకు అందుబాటులోవుండని ప్రాంతాలలో ఉచిత వైద్యశాలలను ప్రారంభించాలని శ్రీ రావు రోటరీవారికి సలహాఇచ్చారు.

సమావేశం చైర్మన్ శ్రీ కె.ఎస్. దత్తు తన స్వాగతోపన్యాసంలో, ప్రస్తుతపు రోటరీ 315 జిల్లా గవర్నర్ శ్రీ జి.ఎస్. కె. ఆర్య కాలంలో రోటరీ క్లబ్బులలో 10 శాతం సభ్యులు పెరిగారని తెలియజేశారు.

రోటరీ జిల్లా 315 గవర్నర్ శ్రీ జి.ఎస్. కె. ఆర్య రోటరీక్లబ్బుల వారు సమాజానికి చేసిన సేవలను గురించి వివరించారు. ఇటీవల "అర్ ప్రమ్‌యుంగ్ హింద్" అన్న రోటరీ వారు నిర్వహించిన చిత్రప్రదర్శనం పోటీలో వైరోటరీ జిల్లాలోని పలుప్రదేశాల నుంచి ఎనిమిది వేల

విశాఖ డైరీ

అయిదువందల మంది 6—16 సంవత్సరాల మధ్య వయస్సుగల బాలబాలికలు పాల్గొన్నారు. ఈ పోటీలో 10—16 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన గ్రూపులో విశాఖపట్టణంలోని టింపనీ స్కూలుకు చెందిన 13 సంవత్సరాల వయస్సుగల కుమారి ఎ. పార్వతీదేవి మొదటి బహుమతి పొందారు. రాజమండ్రికి చెందిన 10 సంవత్సరాల వయస్సుగల చిరంజీవి జి. సత్యనారాయణ ద్వితీయ బహుమతి భీమవరంకు చెందిన 13 సంవత్సరాల వయస్సుగల చిరంజీవి జె. శంకరరావు తృతీయ బహుమతులు పొందినట్టు తెలియజేశారు.

ఇదే విధంగా 6-9 సంవత్సరాలమధ్య వయస్సుగల గ్రూపులో విజయవాడకు చెందిన 9 సంవత్సరాల వయస్సుగల చిరంజీవి ఎస్. రామగోపాల్ మొదటి బహుమానం. విశాఖపట్టణానికి చెందిన 8 సంవత్సరాల వయస్సుగల కుమారి ఎస్. రమాదేవి ద్వితీయ బహుమతి, నిజామాబాద్ పట్టణానికి చెందిన 7 సంవత్సరాల వయస్సుగల చిరంజీవి బి. శశాంక తృతీయ బహుమతి గెలుపొందినట్టు శ్రీ ఆర్య తెలియజేశారు.

1974-75వ సంవత్సరంలో అందులకు, కంటిజబ్బులవారికి సహకరించే విధిత్రం "బస్ ట్రూ రోటరీ" అన్న పథకాన్ని భారీ ఎత్తున ఎలా ప్రాంతాలలో అమలుజరుపుతున్నట్టు రోటరీ సమావేశంలో తెలియజేయబడింది. ఈ పథకంక్రింద మొబైల్ నేత్ర శిబిరం విజయవాడలో డిసెంబరు నెలలో నిర్వహించారు. ఈ శిబిరంలో మూడు వేల మంది దృష్టిని తనిఖీ చేయడం, 302 మంది కి శస్త్ర చికిత్సలు చేయడం జరిగినట్టు రోటరీ జిల్లా కమ్యూనిటి సర్వీస్ చైర్మన్ శ్రీ జి. కామరాజు తెలియజేశారు. ఈ నేత్రశిబిరం నిర్వహణకు 40 వేల రూపాయలు ఖర్చు అయినట్టు శ్రీ కామరాజు తెలియజేశారు

ఇదేవిధంగా, రోటరీజిల్లా 315లో వున్న పలు రోటరీక్లబ్బులు వారి ప్రాంతాలలో చేసిన సేవాకార్యక్రమాల గురించి విపులంగా పొటోల్ద్వారా వివరించి చూపించారు.

రోటరీసంస్థ మహిళా విభాగం (ఇన్నర్ వీల్) జిల్లా సమావేశంకూడా ఇదే సందర్భంలో జరిపారు.

ఈ రోటరీ సమావేశానికి ఆస్ట్రేలియా దేశంనుంచి అంతర్జాతీయ రోటరీసంస్థ అధ్యక్షుని ప్రతినిధిగా శ్రీ కెన్నత్ షెల్ హాజరయ్యారు.

దేశంలో కనీస అవసరాలను తీర్చుకొనలేక, నిత్యం సమస్యలతో సతమతమౌతున్న అనేక లక్షల ప్రజానీకానికి ఏదోరూపంలో మరింతగా రోటరీ సంస్థలవారు సేవచేస్తారని ఆశిద్దాము

—టి ఎస్.

సినాయ్‌లోని ఇజ్రాయెల్ సేనలు వైదొలగకపోతే....

సమితిదళం గడువు పొడిగింపుకు తాము సమ్మతించబోమని శ్రీ సాదత్ ఉద్ఘాటన

కయిరో, జనవరి 15— ఇజ్రాయెల్ సేనలు ఈజిప్షియన్, సిరియన్, జోర్డానియన్ రంగాలనుంచి మూడు మాసాలలో ఉపసంహరించుకొనకపోతే సినాయ్ ఎడారిలో సమితి శాంతిదళం పనిచేసే కాలపరిమితిని పొడిగించడాన్ని ఈజిప్టు వ్యతిరేకించగలదని నిన్న ప్రెసిడెంట్ సాదత్ ప్రకటించారు. మధ్య ఆసియా సంక్షోభ పరిష్కారానికి ఉద్దేశించిన విధానాల విషయంలో సోవియెట్‌కుబదులు అమెరికాకే తాను ప్రాధాన్యమివ్వగలనని కూడా ప్రెసిడెంట్ సాదత్ సూచించారు.

అయినా, అగ్రరాజ్యాలలో దేనితోను తాము చేరబోమని ఆయన స్పష్టంచేశారు. మూడవ ప్రపంచానికి చెందిన దేశాలలో, యూరప్‌లో పర్యటించాలని తాను అభిలషిస్తున్నట్టు ఆయన తెలిపారు.

ఇక్కడ ఫ్రెంచి లాయర్ల ప్రతినిధివర్గంతో జరిపిన సమావేశంలో ఈజిప్టు అభివృద్ధికి ఇట్టి అభిప్రాయాలను వెల్లడించారు.

వచ్చే ఏప్రిల్ 24వ తేదీతో సమితి శాంతిదళాన్ని పంచే గడువు పూర్తి అవుతుందని, ఆ తర్వాత సమితి పై ఒప్పందాన్ని కొనసాగించడానికి అనుమతించడమా లేదా అనే విషయాన్ని తాము పరిశీలిస్తున్నామని ప్రెసిడెంట్ సాదత్ వెల్లడించారు.

సినాయ్‌లోని ఇజ్రాయెల్ సేనలను మరింతగా తగ్గించుకొనకపోతే సూయెజ్ కాల్వను తెరవబోమని కూడా ఆయన ఉద్ఘాటించారు.

సమితి కార్యదర్శి హెచ్చరిక

న్యూయార్క్, జనవరి 15— ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్ట్ వాల్డ్‌హీమ్ మధ్య ఆసియా పరిస్థితి అత్యంత ప్రమాదభరితంగా వున్నదని హెచ్చరిస్తూ ఆ ప్రాంతంనుంచిసమితి శాంతి దళాలను ఉపసంహరించుకొనవలసిన పరిస్థితి ఏర్పడవచ్చునని నిన్న సూచించారు.

సమితి శాంతిదళం కాలపరిమితిని తిరిగి పొడిగించడం అనుమానాస్పదమని ఆయన అన్నారు. సమితి శాంతిదళం కాలపరిమితి ఈజిప్షియన్—ఇజ్రాయెలీ రంగంలో ఏప్రిల్‌లో, గోలన్ హైట్స్ రంగంలో అక్టోబర్‌తో ఒక నెలోజులలో పూర్తిఅవుతుంది.

క్రిందటి నవంబర్‌లో డమాస్కస్‌లో ప్రెసిడెంట్ హాఫెజ్ అస్సాద్‌తో తాను జరిపిన చర్చల గురించి ప్రస్తావిస్తూ, అరు నెలలు పూర్తి అయిన తర్వాత సమితి శాంతి దళాన్ని కొనసాగించడానికి తాము అంగీకరించగలమని భావించరాదని స్పష్టం చేసినట్టు డాక్టర్ వాల్డ్‌హీమ్ తెలియజేశారు.

అరబ్ దేశాలపై పాలస్తీనా నాయకుని విమర్శ

బీరూట్, జనవరి 15— పాలస్తీనా విమోచన సంస్థ అధ్యక్షుడు శ్రీ యాసిర్ అరాఫత్ అరబ్ పెట్రోల్ ఉత్పత్తి దేశాలు తమ బిక్వర్యాన్ని అమెరికాలో పెట్టబడులు పెట్టడానికి ఉపయోగిస్తున్నందుకు విమర్శించారు.

తన గెరిల్లాలు శీతాకాలానికి కొత్త బూట్లు సంపాదించుకునే స్థితిలో లేనప్పుడు అరబ్ దేశాలు ఇట్టి విధానాన్ని అవలంబించడం విచారకరమని ఆయన అన్నారు.

ఇరాన్ షా పునరుద్ఘాటన

వియన్నా, జనవరి 15— ఇరాన్ అరబ్‌లలక్ష్యాన్ని బలపరచగలదని, అయితే, ఎత్తిన ఆసియాలో తిరిగి యుద్ధం వస్తే తాము ఏ పక్షాన చేరబోమని షా మహ్మద్ రెజాపహ్లావి పునరుద్ఘాటించారు.

ప్రస్తుత శాంతి ప్రయత్నాలు విఫలమైతే, ఇరాన్ వైఖరి ఏ విధంగా వుండగలదని ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో ప్రశ్నించగా ఆయన ఇట్టి అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

ఇరాన్ షా ఆనధికారపు హోదాలో ఇక్కడికి వచ్చారు. ఆయన ఇక్కడ వైద్య పరీక్ష కూడా చేయించుకొంటారు.

సౌదీ అరేబియా వైఖరి

డమాస్కస్, జనవరి 15— సౌదీ అరేబియా రాజు ఫైజల్ నిన్న తన అరబ్ దేశాల యాత్రకు ప్రారంభిస్తూ ఇజ్రాయెల్‌తో జరుపుతున్న పోరాటంలో తాను పెట్రోలు వాణిజ్యం ద్వారా సంపాదించిన అపారమైన ధన సంపదతో అరబ్ దేశాలకు అండగా నిలవగలమని ప్రకటించారు.

సిరియన్ ప్రెసిడెంట్ హాఫెజ్ అస్సాద్ మాట్లాడుతూ, రాజు ఫైజల్‌తో తాను జరిపగల సమావేశం అరబ్ సమైక్యాన్ని పటిష్టం చేయగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

డమాస్కస్ విమానాశ్రయంలో ఉభయ నాయకులు సమావేశం జరిపిన తర్వాత తమ దేశాల ఉన్నత గౌరవ చిహ్నాలను మార్చిపుచ్చుకొన్నారు.

లెబనాన్‌పై ఇజ్రాయెల్ సేనల దాడి

బెరూట్, జనవరి 15— ఇజ్రాయెల్ సేనలు దక్షిణ లెబనాన్ పూర్తిగా తమ స్వాధీనంలోకి తెచ్చుకొనిపోయి, ఖార్‌పెలో అనే పరిహద్దు పట్టణంవద్ద పాలస్తీనియన్ గెరిల్లాలతో సంఘర్షణలు తలపడి ఇక్కడికి అందిన వార్తలు తెల్పుతున్నాయి.

ఈ ప్రాంతంలో పోయిన నాలుగు రోజులుగా ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నాయి.

ఇండియాకు అమెరికా సహాయం హెచ్చుగా లభించడట : విలియమ్ సాక్స్‌బీ ప్రకటన

వాషింగన్, జనవరి 15—అంతర్జాతీయ ఇంధన సంక్షోభం పరిణతి అధ్వాన్నమౌతున్న దృష్ట్యా ఇండియాకు అమెరికా అత్యవసర సహాయం చేయలేకపోవచ్చున్న సందేహాన్ని ఇండియాలో అమెరికా రాయబారిగా నియమితులైన విలియమ్ సాక్స్‌బీ వ్యక్తపరిచారు.

అమెరికా పెక్కు చిక్కులను ఎదుర్కొంటున్న దృష్ట్యా ఇండియాకు హెచ్చు సహాయం చేయడం సాధ్యపడక పోవచ్చునని ఆయనన్నారు.

ఆయన నిన్న ఇక్కడ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఇలా అన్నారు:

"వచ్చే కొద్దిసంవత్సరాలలో మేము పెక్కు చిక్కులను ఎదుర్కొనవలసి వుంటుంది. అందువల్ల ఇతర దేశాలకు పెద్దగా సహాయం చేయలేకపోవచ్చు. కాని ఇతర దేశాలకు సహాయం చేయాలన్నదే మా అకాంక్ష."

ఇండియా, అమెరికాల మధ్య సంబంధాలు మెరుగుపడగలవన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఉపఖండంలోని దేశాల మధ్య సహకారాన్ని ప్రోత్సహించడానికి అమెరికా చేయగలిగినదంతా చేస్తుందని సాక్స్‌బీ అన్నారు.

అటార్నీ జనరల్ పదవి స్వీకరించడానికి ముందు పెక్కుసార్లు ఇండియా సందర్శించిన సాక్స్‌బీ మాట్లాడుతూ భారత దేశాన్ని గురించి, భారతీయుల గురించి అమెరికన్ ప్రజలు చాలా తెలుసుకొనవలసి వున్నదని చెప్పారు.

కాంగ్రెసు పార్టీలో సమైక్యతాసాధనకు కృషి

మాజీమంత్రి శ్రీ మదన్ మోహన్ విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 13— కాంగ్రెసు పార్టీ కార్యక్రమాలు, సిద్ధాంతాల అమలుకు పార్టీలో సమైక్యత సాధించవలసిన అవసరం వున్నదన్న అభిప్రాయాన్ని రాష్ట్ర మాజీ మంత్రి శ్రీ ఎ. మదన్ మోహన్ పునరుద్ఘాటించారు.

ఆయన ఇక్కడి విలేకరులతో మాట్లాడుతూ పెక్కుమంది ఇతర కాంగ్రెసు వాదులు నాగార్జునసాగర్ శిక్షణ శిబిరంలో పాల్గొనడానికి ఉత్సాహం చూపిస్తుండడం సంతోషమని అన్నారు. గత వారంలోను తాను చేసిన ప్రకటన అంతరార్థాన్ని పి. సి. సి. అధ్యక్షుడు బాగా గుర్తించడం అవసరమని ఆ సమయంలో పార్టీ క్రమశిక్షణ మొదలైన అంశాలను గుర్తుకు తెచ్చుకొనరాదని అన్నారు.

కడచిన 18 నెలలో తాను కలుసుకోలేదని పి. సి. సి అధ్యక్షుని కలుసుకోలేదని ఆయన చెప్పేమాట యథార్థమైనది కాదు అని మదన్ మోహన్ తెలిపారు. పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ వి. వెంకట నారాయణ పలువ్యాయములు కలుసుకొని ఆయనతో మెదక్ జిల్లా కాంగ్రెసు కమిటీ ఏర్పాటు గురించి చర్చించడం జరిగిందని అన్నారు.

పి.సి.సి.ఏర్పాటువిషయంలో తానుచేసిన ప్రతిపాదనలకు సూచనలను లోనిపుచ్చడం జరిగిందని శ్రీమదన్ మోహన్ తెలియచేస్తూ ఒక పి. సి. సి సభ్యుడు సమాజ్ సుధార్ సంఘర్ష సమితి కార్యాలయాన్ని మెదక్ జిల్లాలో ప్రారంభించిన విషయాన్ని కూడ ప్రస్తావించారు.

పెట్రోల్ పరిశ్రమ అభివృద్ధికి బోర్డు ఏర్పాటు

న్యూఢిల్లీ, జనవరి 14— పెట్రోలు పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన ఆర్థిక సహాయం ఇతర సహకారాన్ని అందజేయడానికి కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి శ్రీ కె. డి. మాలవియా అధ్యక్షతన ఒక బోర్డును ఏర్పాటు చేశారు.

ఈ బోర్డులో 11 మంది సభ్యులున్నారు

పూనా యూనియన్ నిశిత విమర్శ

పూనా, (వార్తా), జనవరి 15—ప్రపంచ భాషగా ఐక్యరాజ్యసమితి గుర్తించడగిన హక్కు హిందీ భాషకు వుందని ఆచార్య వినోబా భావే ఇటీవల ఇక్కడ అన్నారు. ప్రపంచంలో హిందీ మాట్లాడే వారికి ద్వితీయ స్థానం వుందని ఆయన పేర్కొన్నారు. శ్రీ భావే ప్రసంగాన్ని ఇంటర్ ప్రిటు చేసిన ప్రపంచ హిందీ మహాసభలో పాల్గొన్న ప్రతినిధులకు వివరించారు.

ఆయన మౌనవ్రతం పాటించడానికి ముందు ప్రసంగాన్ని చదివి చేశారు.

స్పానిష్ భాష మాట్లాడేవారు 16 కోట్ల మందే అయినప్పటికి ఆ భాషకు ఐక్యరాజ్య సమితిలో అధికారభాషగా గుర్తింపువుందని, కాని, హిందీ ఇంకా ఆ స్థానాన్ని పొందలేకపోయిందని శ్రీ భావే అన్నారు

లోటుపాటు కేంద్ర షిప్పింగ్ నౌకాయాన శాఖ మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి శ్రీ భావేను కలుసుకున్నారు. తర్వాత ఆయన మహాసభ ప్రతినిధులతో పాటు ఆశ్రమంలో ప్రార్థనలో పాల్గొన్నారు

రిపోర్టర్ సత్యం

మీరు వెళ్ళిపోతున్నందుకు అంతా సంతోషిస్తున్నారుట, అందుకే ఎవరూ మీకు నల్ల జెండాలు చూపించడంలేదు

గార్సియాలో సైనిక స్థావరం విస్తరణ

అమెరికాతో త్వరలో ఒప్పందం జరగనున్నట్టు బ్రిటిష్ మంత్రి వెల్లడి

లండన్, జనవరి 15—హిందూమహాసముద్రంలోని డియెగోగార్సియా దీవిలో ప్రస్తుతం వున్న సైనిక స్థావరాన్ని ఒక మైనస్‌గా విస్తరించే విషయమై అమెరికాతో బ్రిటన్ త్వరలో ఒకఒప్పందం కుదుర్చుకొనగలదని బ్రిటిష్ రక్షణ శాఖ స్టేట్‌మంత్రి విలియమ్ రిడ్జర్స్ చెప్పారు.

ఆయన నిన్న రాత్రి కామన్స్ సభలో మాట్లాడుతూ, అయితే ఈ ఒప్పందం ఆ ప్రాంతంలో అయిదవసమితి వుండాలన్న బ్రిటిష్ విధానానికి విరుద్ధంకాదని అన్నారు.

"ఆయుధ పరిమితి వుండాలన్న మన విధానానికి అనుగుణంగానే ఈ ఒప్పందాలు కుదుర్చుకొనగలము" అని రిడ్జర్స్ చెప్పారు.

ఆస్ట్రేలియా సూచనకు బ్రిటన్ మద్దతు

హిందూ మహాసముద్ర ప్రాంతంలో ఆయుధ పరిమితి గురించి అమెరికా, సోవియెట్ యూనియన్‌లు చర్చలు జరపాలన్న ఆస్ట్రేలియా సూచనను బ్రిటన్ బలపరుస్తున్నదని ప్రధాని హెరాల్డ్ విల్సన్ మొన్న పార్లమెంటులో చెప్పారు.

హిందూ మహాసముద్రంలో ఆయుధ పరిమితికి ఎట్లి ఏర్పాట్లు జరగాలన్న, అది అమెరికా సోవియెట్ ప్రభుత్వాలు పాల్గొనిదే సాధ్యంకాదన్న ఆస్ట్రేలియా ప్రధాని విట్లామ్ అభిప్రాయంతో తాను ఏకీభవిస్తున్నట్టు విల్సన్ చెప్పారు.

హిందూ మహాసముద్రంలో అమెరికన్ నౌకలు : వాల్డ్‌హీమ్ ఆందోళన

న్యూయార్క్, జనవరి 15— హిందూ మహాసముద్రంలో అమెరికన్ యుద్ధ నౌకల సంఖ్యలను దృష్ట్యా ఆ ప్రాంతాన్ని శాంతి మండలంగా జనరల్ అసెంబ్లీ చేసిన ప్రకటనకు అనుగుణంగా గౌరవించవలసిన చర్యల గురించి తాను పరిశీలిస్తున్నట్టు సమితి ప్రధాన కార్యదర్శి వాల్డ్‌హీమ్ నిన్న ఇక్కడ చెప్పారు.

ఇండో—చైనాలో విమోచన సంఘటనాదాలను నిలిపివేయవలసిందిగా ఉత్తర వియత్నాంకు విజ్ఞప్తి చేయాలని అమెరికా చేసిన సూచన గురించి కూడా తాను పరిశీలిస్తున్నట్టు డాక్టర్ వాల్డ్‌హీమ్ చెప్పారు.

అమెరికా విమానవాహక నౌక ఎంటర్‌ప్రైజ్ నాయకత్వాన అమెరికా యుద్ధ నౌకలు హిందూమహాసముద్రంలో ప్రవేశించినట్టు వచ్చిన వార్తలపట్ల ఆయన ఆందోళన వెలిబుచ్చారు.

మరొక అమెరికన్ యుద్ధ నౌక ధ్వంసం

వాషింగన్, జనవరి 15— అమెరికన్ విమాన వాహక నౌకకు చెందిన ఎఫ్-14 ఫైటర్ విమానం నిన్న హిందూమహాసముద్రంలో కూలిపోయినట్టు రక్షణ శాఖ ప్రకటించింది.

ఎంటర్‌ప్రైజ్ విమాన వాహక నౌకకు చెందిన విమానం ఈ విధంగా కూలిపోవడం 48 గంటలలో ఇది రెండవసారి.

మొన్న ఉపయం ఇఎ-68 గూఢచారి విమానం ఒకటి హిందూ మహాసముద్రంలో కూలిపోయింది.

కేంద్ర కార్మిక మంత్రి శ్రీ కె. వి. రమణారెడ్డి జనవరి 12వ తేదీన మాట్లాడుతూ ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ సంస్థలో పనిచేసేవారు సామర్థ్యాన్ని, సేవాతత్పరతను ప్రదర్శించిన పక్షంలో మరికొన్ని రంగాలకు దీన్ని విస్తరించడం జేయడం సాధ్యపడగలదని వివరించినట్టు తిరువేంద్రం వార్త

ఐక్యరాజ్య సమితిలో అధికార భాషగా హిందీకి హక్కు

వినోబా భావే ఉద్ఘాటన

పూనా, (వార్తా), జనవరి 15—ప్రపంచ భాషగా ఐక్యరాజ్యసమితి గుర్తించడగిన హక్కు హిందీ భాషకు వుందని ఆచార్య వినోబా భావే ఇటీవల ఇక్కడ అన్నారు. ప్రపంచంలో హిందీ మాట్లాడే వారికి ద్వితీయ స్థానం వుందని ఆయన పేర్కొన్నారు. శ్రీ భావే ప్రసంగాన్ని ఇంటర్ ప్రిటు చేసి ప్రపంచ హిందీ మహాసభలో పాల్గొన్న ప్రతినిధులకు వివరించారు.

ఆయన మౌనవ్రతం పాటించడానికి ముందు ప్రసంగాన్ని చదివి చేశారు.

స్పానిష్ భాష మాట్లాడేవారు 16 కోట్ల మందే అయినప్పటికి ఆ భాషకు ఐక్యరాజ్య సమితిలో అధికారభాషగా గుర్తింపువుందని, కాని, హిందీ ఇంకా ఆ స్థానాన్ని పొందలేకపోయిందని శ్రీ భావే అన్నారు

లోటుపాటు కేంద్ర షిప్పింగ్ నౌకాయాన శాఖ మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి శ్రీ భావేను కలుసుకున్నారు. తర్వాత ఆయన మహాసభ ప్రతినిధులతో పాటు ఆశ్రమంలో ప్రార్థనలో పాల్గొన్నారు

కొత్త ఇంగ్లీషు పుస్తకం

పెట్రోలు కొరతకు కారణాలు

స్వాతంత్ర్య పోరాటం దగ్గరనుంచి కార్మికోద్యమం వరకు, జెయిలు జీవితం దగ్గరనుంచి ఆర్థిక పత్రికా రచనవరకు బంగారమే మెహతా జీవితంలో అనేక దశలు చూచారు. ఆయన స్వాతంత్ర్యోద్యమ, ఆయన పోరాటదృష్టి ఆయన పత్రికా రచనలో ప్రతిబింబిస్తాయి. ఇటీవల ఆయన పత్రికారచనలోపాటు గ్రంథరచనను కూడా చేస్తున్నారు. ఇప్పుడు వెలువడిన ఆయన కొత్త గ్రంథం "ఇండియా అండ్ ది వర్ల్డ్ ఆయిల్ క్రయిసిస్" (స్టెర్లింగ్ పబ్లిషర్స్, ఎ1/9, సఫ్దర్‌జంగ్ ఎన్‌క్లేవ్, న్యూఢిల్లీ—16. వెల: 25 రూపాయలు.)

ఇప్పటి పెట్రోల్ కొరతను గురించి శ్రీ మెహతా ఇలా అంటున్నారు:

"తమ ముడిపెట్రోలును హెచ్చుధరలను, అహేతుకంగా కనిపించే ధరలను కోరుతున్న అరబ్‌లు ఒక్కసారి మెరుపుగామారిపోయారనుకోనక్కరలేదు వైనికదోస్కం చేసుకుంటాయని, ప్రతీకారం చేస్తామని అ

ఐజిపితో సహా ముగ్గురు పోలీసు ఉన్నతాధికారుల కాల్పివేత

లఘుపరిశ్రమలకు విద్యుత్ సరఫరా పెంపు

శ్రీ బిసిరెడ్డి వెల్లడి

హైదరాబాద్, జనవరి 15 — రాష్ట్రంలో లఘు పరిశ్రమలను నిర్వహించే స్వయం ఉపాధుల నేర్పరచుకున్న టెక్నోక్రాట్లకు విద్యుత్తు సరఫరాను 50 శాతంనుంచి 90 శాతానికి పెంచడానికి రాష్ట్ర విద్యుత్తు బోర్డు నిర్ణయించింది.

హైదరాబాద్ ఆకాశవాణి కేంద్రం నిర్వహించిన ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో మాట్లాడుతూ, రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ బిసిరెడ్డి, లారీ పరిశ్రమలకు కూడా విద్యుత్తు సరఫరాను పెంచాలనే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని తెలియజేశారు.

ఐజాల్‌లో మిజో విద్రోహుల దుశ్చర్య

షిల్లాంగ్, జనవరి 15 — కేంద్రపాలిత ప్రాంతమైన మిజోరమ్ రాజధాని ఐజాల్‌లో పోలీసు ప్రధానకార్యాలయంలోనే ఇన్‌స్పెక్టర్ జనరల్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్, పోలీసు సూపరింటెండెంట్‌లను మిజో విద్రోహులు కాల్చివధించినట్లు నేటి రాత్రి ఇక్కడ అధికార పూర్వకంగా తెలియచ్చింది.

పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ జి. ఎస్. అర్యా, డి. ఐ. జి శ్రీ సి. ఎ. పెహా, ఎస్. పి. పరదాన్ గిలేసన్ సాయంత్రం 3-45 గంటలకు మీటింగ్‌లో పాల్గొనగా పిఐజి ఇన్‌స్పెక్టర్ దుస్తులలో ఇద్దరుపచ్చి వారిపై కాల్పులు జరిపారు.

కాల్పులు జరిపిన ఆగంతకులు వెంటనే పారిపోయారు. వారు స్టెన్‌గన్, ఆటోమాటిక్ రైఫిల్ ఉపయోగించినట్టు తెలుస్తున్నది.

వారు ఒక జీపులో ఐ.జి పి ఆఫీసుకు వెళ్ళారు.

ముగ్గురు పోలీసు అధికారులు అక్కడికక్కడే మరణించారు.

ఈ దుర్ఘటన జరిగిన వెంటనే వైస్ ప్రెసిడెంట్ గవర్నర్ శ్రీ ఖన్నూరీ, ముఖ్యమంత్రి ఛాల్ చుంగా, రాష్ట్ర హోంమంత్రి హాలా హుటాహుటిగా హత్యాస్థలానికి వెళ్ళారు.

హంతకులు ఇంకా పట్టుబడలేదు.

రాజధాని నగరంలో నిరవధికంగా కర్ఫ్యూ విధించినట్టు, గిలింపు జరుగుతున్నట్టు జిల్లా అధికారులు తెలియజేశారు.

కేంద్ర హోం మంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి ఐజాల్ రానున్న సందర్భంలోనే ఈ దారుణం జరిగింది.

మిజోరమ్‌లో తిరుగుబాటు 1966లో ప్రారంభమైంది.

ఒంగోలు సమితి బడ్జెట్‌కు ఆమోదం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, జనవరి 15 — 1975-76 సంవత్సరమునకు నూతన ఆంధ్ర బడ్జెట్లలో ప్రాథమిక విద్యకై తొమ్మిది లక్షల 71 వేల ఏడు వందల రూపాయల మొత్తాన్ని ఒంగోలు పంచాయితీ సమితి సర్వ సభ్య సమావేశంలో కేటాయించారు.

సమితి అధ్యక్షులు శ్రీ పోతుల చెంచయ్య అధ్యక్షతన సమితి కార్యాలయములో సమితి నూతన బడ్జెటు సమావేశం జరిగింది.

సమావేశంలో 1974-75 రివైజుడు బడ్జెటు 75-76 అంచనా బడ్జెటును సమితి విస్తరణాధికారి శ్రీ యం. రామచంద్రరావు ప్రవేశపెట్టారు.

సమితి సభ్యులు బడ్జెట్టులను సావధానంగా పరిశీలించి ఏకగ్రీవంగా ఆమోదించారు.

75-76 అంచనా బడ్జెటులో వ్యవసాయము-వనరులపోషణ, విద్య పరిశీలకుడు 42 వేల వందరూపాయలు, రహదార్లకు, 53 వేల రూపాయలు మహిళాభ్యుదయానికి 24 వేల రూపాయలు, వైద్యం-ప్రజారోగ్యానికి 1 లక్ష 51 వేల మూడు వందల రూపాయలు సాంఘిక సంక్షేమానికి 32 వేల 2 వందల రూపాయలు ప్రాథమిక విద్యకు 9 లక్షల 71 వేల ఏడు వందల రూపాయలు కేటాయించారు.

అంతర్జాతీయ పంటల పరిశోధనా సంస్థ భవనానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి శంకుస్థాపన చేసినప్పటి దృశ్యం. ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుకు కూడా ఫొటోలో చూడవచ్చు.

12 వేల హెక్టార్లలో వెదురు మొక్కల పెంపకం

రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ సంకల్పం

విశాఖపట్నం, జనవరి 14-విశాఖపట్నంలో నెలకొల్పనున్న పల్పు ఫ్యాక్టరీకి పనిచేయవలసిందిగా 12 వేల హెక్టార్లలో వెదురు మొక్కల పెంపకాన్ని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చేపట్టగలదని అటవీ శాఖ చీఫ్ కన్సర్వేటర్ శ్రీ పి. ఎస్. రావు ఇక్కడ విలేకరులతో చెప్పారు.

ఖమ్మం జిల్లాలో ఈ సంవత్సరం 400 హెక్టార్లలో చేశారు. 600 హెక్టార్లలో వెదురు, 200 ఎకరాలలో యూకలిప్టస్ మొక్కలను నాటారు.

1973-74లో అటవీశాఖవల్ల పలప్రాయం కోటి 60 లక్షల రూపాయలని అయన చెప్పారు.

రైలులో 25 వేల విలువగల వస్త్రాల అపహరణ

నెల్లూరులో స్వాధీనం

నెల్లూరు, జనవరి 15 — 20 రోజుల క్రితం నడుస్తున్న రైలునుంచి దొంగిలించబడిన 25 వేల రూపాయలు విలువచేసే వస్త్రాలను కడచిన ఆదివారంనాడు ఇక్కడ ఒక గృహంలో పోలీసులు కనుగొని, వశపరచుకున్నారు.

ఒక వ్యక్తిని అంతకుముందు అరెస్టు చేయడంతో వస్త్రాలను కనుగొనడం సాధ్యపడింది. పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

ఐజాల్‌కు ఇద్దరు సీనియర్ పోలీసు అధికారుల రాక

ఐ.జి., డి.ఐ.జి. బాధ్యతల నిర్వహణ

సమిత్తం కేంద్ర ప్రభుత్వంచే నియామకం

న్యూఢిల్లీ, జనవరి 15 — మిజోరంలో పోలీసు ఐ. జి డి. ఐ. జి. బాధ్యతలను చేపట్టే నిమిత్తం కేంద్ర ప్రభుత్వం ఇద్దరు సీనియర్ పోలీసు అధికారులను అక్కడకు పంపించిందని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ వర్గాలు నిన్న ఇక్కడ తెలిపాయి.

ఐ. జి., డి. ఐ. జి మిజోరం పోలీసు ఎస్. పి. లను హత్యచేసిన హంతకుల పట్టు ఉద్యమం చేసే నిమిత్తం కేంద్రం పంపిన్న ఉద్రత ఏర్పాటు ఇలా పంపుతున్నది.

నేరస్తుల అణచి తీయడంలో దృఢమైన వైఖరి తీసుకోవలసింగా కేంద్ర హోం మంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి స్థానిక అధికారులను ఆదేశించారు.

కాల్పుల సంఘటన సందర్భంగా ఇప్పటి వరకు ఎట్టి అరెస్టులు జరుగలేదు. ఇది ఇలావుండగా మిజోరాంలో తరిగి ఎట్టి సంఘటనలు జరగలేదని హోం మంత్రిత్వ శాఖ వర్గాలు పేర్కొన్నాయి.

కాల్పులలో చనిపోయిన శ్రీ జి. ఎస్. అర్యా స్థానే సరిహద్దు భద్రతాదళం ఐ. జి. బ్రిగేడియర్ రజేశ్వరు నియమించాలని కేంద్రం నిర్ణయించింది.

మిజోరంలో పరిస్థితిని స్వయంగా తెలుసుకునే నిమిత్తం హోంశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. కె. ముఖర్జీగారు, శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు త్వరలో అక్కడకు వెళ్ళవచ్చు.

లక్నోలో యు. పి గవర్నరు శ్రీ ఎం. చెన్నారెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ బహుగుణ, ఐ. జి. పి శ్రీ కె. స్వీకరించారు

నేరస్తులను పట్టుకున్నవారికి 25 వేలరూపాయల బహుమతి

నేరస్తులను పట్టివంగాగాని, చనిపోయిన స్థితిలోగానే పట్టుకొనడంలో పహాయపడే వారికి 25 వేల రూపాయల బహుమతిని మిజోరం ప్రభుత్వం ప్రకటించింది.

తిరుగుబాటుదారులైన హంతకులు ఉపయోగించిన జీపు ప్రభుత్వ జీపుగా గుర్తించినట్టు అధికారవర్గాలు యు. ఎస్. ఐ. వార్తా సంస్థకు తెలియజేశాయి

ఇండియా విజయం

(1 వ పేజీ తరువాయి)

అందరిని ఆకర్షించింది. అతను మూడు క్యాచెస్ తీసుకున్నాడు.

విశ్వనాథ్‌కు తిరిగి మేన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు

భారత బ్యాట్స్‌మన్ గుండప్ప విశ్వనాథ్‌కు ఈ టెస్టులో కూడా "మాన్ ఆఫ్ ది మ్యాచ్" అవార్డు లభించింది.

కలకత్తా టెస్టులో కూడా ఈ అవార్డు అతనికి లభించింది

ఈ రెండు టెస్టులలోను మొదటిఇన్నింగ్స్‌లో ఇండియా స్కోర్ పెరగడానికి అతనే దోహదం.

అవార్డు న్యాయ నిర్ణేతలు: భారత జట్టు మేనేజర్ శ్రీ జి. రామచంద్, టెస్టు ఇండియన్ జట్టు మేనేజర్ శ్రీ ఎం. సి. ఎం. అలెగ్జాండర్, స్పోర్ట్స్ పత్రిక సంపాదకుడు శ్రీ ఖాలిద్ అన్సారి.

స్కోర్డు వివరాలు: ఇండియా (మొదటి ఇన్నింగ్స్) 190. రెండవ ఇన్నింగ్స్ 2.6. వెస్టు ఇండీస్ మొదటి ఇన్నింగ్స్ 192 రెండవ ఇన్నింగ్స్:

క్రెయిగ్స్, సిస్కోర్, బి ప్రసన్న 18
గిబ్స్ బి చంద్రశేఖర్ 17
గిబ్స్ సి. స్కోర్, బి చంద్రశేఖర్ 3
కాశీధరణ్ రనౌట్ 51
రిచర్డ్స్ సి ఇంజినీర్, బి ప్రసన్న 2
లాయిడ్ స్టంప్స్ ఇంజినీర్.
బి ప్రసన్న 7
ఎస్. ఫ్యూరేసి, స్కోర్, బి బేడీ 18
జాలియస్ నాట్ 14 బాయిస్ ఎల్. బి డబ్ల్యు బి ప్రసన్న 4. హోల్డర్ సి విశ్వనాథ్ బి బేడీ 4. రాబర్ట్స్ ఎల్. బి.డబ్ల్యు బి బేడీ 0, ఎక్స్ట్రాలు 15. మొత్తం: 154

వికెట్లు: 1-32. 2-45. 3-62. 4-65. 5-85. 6-125. 7-133. 8-133. 9-152

బౌలింగ్: ఫ్రూవ్ 2.0-13-0. పదమ్‌లర్ 2.0-5-0. ప్రసన్న 24.8-41-4. బేడీ 19.3-29-3. చంద్రశేఖర్ 20-6. 51-.

తమిళనాడులో సెలవు

మద్రాసు, జనవరి 15-నాల్గవ టెస్టులో ఇండియా విజయం సాధించినందుకు సంతోష సూచకంగా తమిళనాడు ప్రభుత్వం రేపు రాష్ట్రంలో సెలవు ప్రకటించింది.

అలెగ్జాండర్ వైఖరి

వెస్టిండీస్ జట్టు బ్యాటింగులో విపరీతం కావడమే నాల్గవటెస్టులో వెస్టిండీస్ ఓడిపోవడానికి కారణమని ఆ జట్టు మేనేజర్ ఎం సి ఎం. అలెగ్జాండర్ వ్యాఖ్యానించారు.

లాయిడ్ వ్యాఖ్య

"అంపైర్లు చేసిన కొన్ని నిర్ణయాలు మాకు వ్యతిరేకంగా వున్నాయి. అంతేకాక, మేము అడిన రీతికూడా నిదుర్జాహంగానే వుంది. బొంబాయి టెస్టు మరింత ఆశ్చర్యంగా వుంటుందని ఎదురుచూస్తున్నాము" అని వెస్టిండీస్ జట్టు కెప్టెన్ క్లయివ్ లాయిడ్ అన్నారు.

పటౌడి హర్షం

అద్భుతమైన స్పిన్ బౌలింగ్ రెండవ సారి కూడా ఇండియా విజయం సాధించడానికి కారణమని కెప్టెన్ పటౌడి అన్నారు.

తూర్పుమండలం డివిజనల్ పోటీలు

సింగిల్స్‌లో విజయ్ అయ్యర్‌రాజ్ ఓటమి

బళ్ళారి, జనవరి 15- డివిజనల్ తూర్పు మండలం డివిజనల్ టెన్నిస్‌పోటీలు సింగిల్స్ పోటీలో నిరవధిక అడ్డంగా విజయవాడ కుర్రాడు విజయ్ అయ్యర్‌రాజ్ ఓటమి చెందాడు. మొదటి సెట్ 6-2 తేడాతో గెలిచాడు. రెండవ సెట్టు 6-2 తేడాతో గెలిచాడు. మూడవ సెట్ 6-1 తేడాతో ఎగిరిపోయింది. ఈ సెట్టును విజయ్ 12-10 తేడాతో గెలిచాడు. తరువాత రెండు సెట్లు పోటీ గెలుచుకున్నాడు

ఈ పోటీలను నేడు ఉదయం ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

'సంస్కృతీవికాసానికి ప్రాచీన వైభవం అవగాహన అవసరం'

విజయవాడలో తెలుగు సాంస్కృతికోత్సవాలు ప్రారంభిస్తూ డాక్టర్ గోపాలరెడ్డి ఉద్ఘాటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జనవరి 14 - ఆంధ్రప్రదేశ్ సమగ్రతను, ఐకమత్యాన్ని కాపాడడానికి, కొన్ని శతాబ్దాల ఆంధ్ర సంస్కృతిని స్మరణకు తెచ్చుకొనడానికి అఖిల భారత తెలుగు సాంస్కృతికోత్సవాలు ఉపయోగపడగలవని, నేటి రాత్రి ఇక్కడ మూడు రోజులపాటు జరిగే సాంస్కృతికోత్సవాలను ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ విజయవాడ గోపాలరెడ్డి పేర్కొన్నారు.

ప్రపంచ తెలుగు మహాసభలకు ఉపోద్ఘాతంగా ఇంతవరకు వరంగల్, అనంతపురం కేంద్రాలలో అఖిల భారత తెలుగు సాంస్కృతికోత్సవాలను నిర్వహించారని, విజయవాడ మూడవదని అయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఉత్తర-దక్షిణ భారతలకు వారధివంటిదని ఈ సభలవల్ల తెలుగు దేశం మమ్మంతయ్య అనేక రంగాలలో ప్రగతి సాధించగలదని, మన వారసత్వ సంపదలు, కళలు జీవనం చేసుకొని దాని ద్వారా ప్రపంచ చైతన్యాన్ని ఇనుమడింపచేసుకునే అవకాశం ఏర్పడగలదని అయన అన్నారు.

కృష్ణాతీరంలో బౌద్ధులు, జైనులు, మహమ్మదీయులు, ఆంగ్లేయులు పరిపాలన చేశారని, వారిలోనున్న సింహాసన కనంచేయుని దృష్టిని వెనుకకు మరలించాలని, సమస్యల పట్టాలను మనం మనసం చేసుకోవాలని అయన అన్నారు.

రెండుసార్లు మనలో అనైక్యత ఏర్పడినా ఆంధ్రప్రదేశ్ విచ్ఛిన్నం కాకుండా బయటపడింది. అంతమాత్రాన మన లోగడ కలతలు రగిలించాయని భావించరాదని, దివిమిత్తులో రాష్ట్ర రూపురేఖలు దిద్దుకొనడానికి ఈ సాంస్కృతికోత్సవాలు ఉపకరించగలవని అయన తెలియజేశారు.

అఖిల భారత తెలుగు సాంస్కృతికోత్సవాలు నేడు ఇక్కడ మాటిస్కోర్ కళాశాల ఆవరణలో ప్రారంభమయాయి

సమావేశానికి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు అధ్యక్షత వహిస్తూ, సాంస్కృతికోత్సవాలను నిర్వహించడంవల్ల ప్రజలలో సమైక్యత ఏర్పడడంతోపాటు నూతన చైతన్యం ఏర్పడగలదని, దాదాపల్లా రాష్ట్ర ప్రజలకు-రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య సన్నిహిత సంబంధాలు ఏర్పడగలవని అన్నారు.

ఆహారపు, పిలేదాలు లగ్గాలంటే పనుకు ప్రాధాన్యతనివ్వాలని అన్నారు. ఆంధ్రులు స్థిరనివాసం ఏర్పరచుకొని 2500 సంవత్సరాలు అయిందని అన్నారు.

ప్రస్తుతం వమాయిచేసే ధరలలో ఇంకు లేనేషనల్ తెలుగు ఇన్‌స్టిట్యూట్, ప్రకాశం మెమోరియల్ ఉన్నారాలు, తెలుగు సాంస్కృతిక మ్యూజియం, తెలుగు సంస్కృతి తెలిపే పుస్తకాల ప్రచురణ, చరిత్రకు, పురాణాలకు సంబంధించిన పుస్తకాల ప్రచురణ జరిగగలదని అయన విల్లడించారు

రాష్ట్ర ఉత్సవ సంఘం తరపున జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు స్వాగతం చెప్పారు.

డాక్టర్ పి. వినాత సత్యనారాయణ ఆశీర్వచనం పలికారు.

ఉత్సవ సభకు కార్యదర్శి శ్రీ పిచపత్తి రామకృష్ణారావు వందన సమర్పణ చేశారు.

అనంతరం మాటిస్కోర్ కళాశాల విద్యార్థినులు కూచిపూడి నృత్యరీతి భరత నాట్యప్రదర్శనం, సుబ్రహ్మణ్య బృందం పేరిణి తాండవ నృత్యం ప్రదర్శనలు జరిగాయి.

జహీరాబాద్‌లో డాక్టర్ చెన్నారెడ్డి అభినందన సభ

హైదరాబాదు, జనవరి 15 — జహీరాబాద్‌లో తన గౌరవార్థం ఏర్పాటు చేయబడిన సభలో ఉత్తర ప్రదేశ్ గవర్నర్ డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ప్రసంగిస్తూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మద్దతు ఇవ్వవలసిందని ప్రజలకు ఉద్బోధించారు.

[illegible] మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీ మాణిక్యరెడ్డి ముఖ్య అతిథి సమక్షం చేశారు. కార్య నిర్వాహక శ్రీ ఎం. భాగారెడ్డి స్వాగతం చెప్పారు.

జహీరాబాద్ సమితి అధ్యక్షులు శ్రీ లక్ష్మారెడ్డి వందన సమర్పణ చేశారు.

హార్టి ఎగ్జిబిషన్ ఉస్మానియా విశ్వవిద్యాలయ సాత్కోత్సవం

హైదరాబాదు, జనవరి 15. ఉస్మానియా విశ్వ విద్యాలయం స్వాతంత్ర్యోత్సవం మార్చి 15వ తేదీ సాయంత్రం అయిదు గంటలకు టాగోర్ ఆడిటోరియంలో జరుగుతుంది. ఉత్తరప్రదేశ్ మాజీ గవర్నరు డాక్టరు వి గోపాలరెడ్డి స్నాతకోపన్యాసం చేస్తారు.

పరిశ్రమలలో ఓవర్ టైమ్ పద్ధతి రద్దుకు యోచన

కార్మిక మంత్రి శ్రీ అంజయ్య వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 13 — వేలాది మంది నిరుద్యోగ యువకులకు ఉపాధి సౌకర్యాలు కల్పించడానికి పారిశ్రామిక సంస్థలలో పనిచేసే కార్మికుల "ఓవర్ టైమ్" పద్ధతి రద్దుచేయడానికి, పత సంబంధమైన లేదా జాతి సంబంధమైన ప్రాధాన్యత లేని సెలవులను రద్దు చేయడానికి ఒక ప్రతిపాదన రాష్ట్ర ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తున్నదని కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య ప్రకటించారు.

పనిగంటల యూనిఫికేషన్ సమస్య ప్రారంభిస్తూ మంత్రి శ్రీ అంజయ్య ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిలలో అవినీతివదులైన అధికారులను తొలగించడం పాయనడవల సందని యువకులకు విజ్ఞప్తి చేశారు.

ఇలాంటి అధికారులను పట్టిచ్చిన యువకులకు నగదు బహుమతులు మాత్రమేకాకుండా, ఉద్యోగాల విషయంలో ప్రాధాన్యత ఇచ్చి ప్రభుత్వం ప్రోత్సహించగలదని అయన వెల్లడించారు.

పోలీసు అధికారిచే గిరిజన స్త్రీ మానభంగం

అసిఫాబాద్‌లో అఘాయిత్యం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అసిఫాబాద్, జనవరి 15—తుంసీదాయి అనే గిరిజన స్త్రీని అసిఫాబాద్ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు వెంకటేశ్వరరావు మానభంగం చేసినట్టు తెలుస్తున్నది. దీనిలో అహ్మద్ అనే వ్యక్తికికూడా పాత్ర వున్నట్టు తెలుస్తున్నది.

ఈ విషయాన్ని అధికారులకు టెలిగ్రాం ద్వారా తెలియచేశారు. ప్రభుత్వం వెంటనే దర్యాప్తు జరిపి, నేరస్తులని ఉద్యోగంనుంచి తొలగించాలని జిల్లా కిసాన్ సభ కార్యదర్శి శ్రీ పి. నరసయ్య, పట్టణ ప్రముఖులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

రాష్ట్రంలో ఆర్డినెన్సుల వ్యతిరేకాందోళన

27న ప్రారంభం: జనసంఘం నాయకుని ప్రకటన

[illegible] జనవరి 15 — రాష్ట్రప్రభుత్వం ఇటీవల ఆర్డినెన్సు ద్వారా విడి తీయడానికి [illegible] వాణిజ్య పంటలపై అదనపు పన్నును వేస్తూ చేసిన ఉత్తర్వుకు వ్యతిరేకంగా ఈ నెల 27న రాష్ట్ర అంధ్రప్రదేశ్ శాఖ జనవరి 27న రాష్ట్ర ఉపసభ శాసన సభలు ప్రారంభించే తేదీ నుంచి ఆందోళనను, ప్రదర్శనలను నిర్వహించదలచినట్టు భారతీయ జనసంఘ్ రాష్ట్ర శాఖ కార్యదర్శి శ్రీ బంగారు లక్ష్మి తో "ఆంధ్రజ్యోతి" విలేకరికి తెలియచేశారు.

రాష్ట్రంలో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నాయకత్వాన్ని ప్రశంసిస్తున్న శక్తులు చురుకుగా పనిచేస్తూండడంవల్ల రాష్ట్ర శాసనసభ స్పీకర్ పదవికి అవర్గాలు పోటీచేయుటకు సమాయత్తపడుతున్నట్టు తెలుసుకొని ముఖ్యమంత్రి శీతాకాల శాసన సభ సమావేశం వాయిదా వేశారు. రానున్న బడ్జెట్ సమావేశాన్ని కూడా వాయిదా వేయడం అయుక్తం కాకపోవడం, బడ్జెట్ సమావేశం నాటికి కాంగ్రెస్‌లో ప్రత్యర్థి వర్గాల బలం పుంజుకుంటే రాష్ట్ర శాసనసభకు రద్దుచేయాలని ముఖ్యమంత్రి కోరవచ్చును. శాసనసభకు తరిగి ఎన్నికలు జరిగితే జనసంఘం అందుకు సిద్ధంగా వున్నదని చెప్పారు.

రాష్ట్రంలో కర్ఫ్యూదరువు లేని విధానాన్ని ప్రవేశపెట్టడాన్ని జనసంఘం పూర్తిగా వ్యతిరేకిస్తున్నదని, లేని ధాన్యాన్ని తమ స్వగ్రామాలకు 51 మైళ్ళ దూరం చేర్చమని రైతులను ప్రభుత్వం పత్తిడి చేయడాన్ని నిరసిస్తున్నదని. అలా చేయని వారిని అరెస్టుచేయడంపట్ల కూడా సంఘం తన తీవ్ర అసంతృప్తిని, ఆక్షేపణను తెలియచేస్తున్నదని శ్రీ లక్ష్మణ్ తెలిపారు.

రాష్ట్రంలో కొత్త పంట చేతికందిన నియ్యం మొదలైన అహార ధాన్యాల ధరలు అదుపులో పెట్టలేకపోయినదని ప్రభుత్వాన్ని శ్రీ లక్ష్మణ్ విమర్శించారు.

